క్లుప్తంగా

బీజేపీతోనే సామాజిక న్యాయం

భువనగిరి : బీజేపీ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కో కన్వీనర్ పన్నాల చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఉత్సవాల రాష్ట్ర కో కన్వీనర్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పడమటి జగన్మోహన్‌రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, నాయకులు కపిల్, కృష్ణచారి, నర్సింహారావు, స్వామి, క్రాంతి, దేవేందర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి

వలిగొండ : మానసిక దివ్యాంగులకు అన్ని వసతులు కల్పించాలని రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని లోతుకుంట కస్తూరిబా బాలికల పాఠశాల, టేకులసోమారంలోని సాధన మానసిక దివ్యాంగుల ఆశ్రమాన్ని లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె లీగల్ వలంటీర్స్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, నైట్ డ్యూటీ ఇన్‌చార్జ్ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా బిల్లు ప్రతుల ఆవిష్కరణ

చౌటుప్పల్ : న్యాయవాదుల సవరణ చట్టం ముసాయిదా బిల్లు ప్రతులను మంగళవారం స్థానిక కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, న్యాయవాదులు తడక మోహన్, రాపోలు వేణు, అల్లి స్వాతి, జెల్ల రమేష్, జ్యోతి, ఖయ్యూంపాష, పిట్టల భిక్షమయ్య, కానుగుల వెంకటయ్య, భిక్షపతి, రాఘవేంద్ర, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రజక సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకాశ్



భూదాన్‌పోచంపల్లి : రజక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోచంపల్లి పట్టణానికి చెందిన చేరాల ప్రకాశ్‌ను నియమిస్తూ మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు భిక్షపతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చేరాల ప్రకాశ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడవియ్య డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలో సుందరయ్య భవన్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 12న నిర్వహించనున్న 48 గంటలు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి స్వామి, జిల్లా కోశాధికారి బి లలిత, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్, జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కాన్వొకేషన్ డే



విద్యార్థులతో ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుకుల ప్రవేశపరీక్షలో సీట్లు సాధించిన 21మంది విద్యార్థులతో పాటు ఐదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంగళవారం పాఠశాల ఆవరణలో కాన్వొకేషన్, వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఎల్లయ్య మాట్లాడుతూ.. గత ఏడాది గురుకుల ప్రవేశపరీక్షలో పాఠశాల నుంచి 31మంది విద్యార్థులు సీట్లు సాధించగా, ఈ ఏడాది 21మంది సీట్లు సాధించినట్లు వెల్లడించారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి, ఎంఎస్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి మర్రి మహేందర్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విమల, హేమలత, పద్మావతి, శ్రీనివాస్, సునీత, కృష్ణవేణి, రజని తదితరులున్నారు.

అకాల వర్షం..తడిసిన ధాన్యం



కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

భువనగిరి : మండలంలోని వడపర్తి గ్రామ పరిధిలో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తడిసింది. ఈదురు గా లలు రావడంతో గ్రామానికి చెందిన ఉద్యమారి నవనీతి ఇంటి పైకప్పు లేచిపోయింది. ఇంట్లో ఉన్న వస్తువులు, బియ్యం, దుస్తులు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం మీద కప్పి న టార్పాలిన్లు ఎగిరిదూరంగా పడిపోయాయి.

ఇంటర్‌లో 'ప్రభుత్వ' విద్యార్థుల ప్రతిభ



యార భావన శృతి పూజిత పి.అక్షిత టి.వైష్ణవి



ఒ.శిరీష సిరిపంగు శ్రీజ వనం అఖిల విగ్నేష్ హారిక

భూదాన్‌పోచంపల్లి : ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఫస్ట్ ఇయర్‌లో 53శాతం, సెకండ్ ఇయర్‌లో 77 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ సురేశ్‌రెడ్డి తెలిపారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన యార భావన ఎంపీసీలో 982 మార్కులు, బైపీసీలో కె.పూజిత 904మార్కులు, సీఈసీలో పి.దివ్య 853, సీజీఏలో అభిశరణ్ 862మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో నవ్య 460, భానుశ్రీ 460, బైపీసీలో సంతు423, సీఈసీలో లక్ష్మి ప్రసన్న 448, సీజీఏలో చరణ్‌తేజ 472 మార్కులు సాధించారు.

మోడల్ కాలేజ్‌లో..

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 61శాతం, సెకండ్ ఇయర్‌లో 71శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ నవీన్‌కుమార్ తెలిపారు. ఎంపీసీలో దీపిక 933, బైపీసీలో శ్రుతి 907 మార్కులు సాధించారు.

గురుకుల కాలేజ్‌లో..

మండలంలోని దేశ్‌ముఖి పరిధిలోని బీసీ గురుకుల కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 96శాతం, ఫస్ట్ ఇయర్‌లో 83శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో బి. గణేశ్‌కుమార్ 962, బైపీసీలో శివకేశవ 944 మార్కులు సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో సిద్దు 440, బైపీసీలో భరత్‌కుమార్ 377మార్కులు సాధించారని ప్రిన్సిపల్ చారి తెలిపారు.

మోత్కూరు : ఇంటర్ ఫలితాల్లో మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ జి.ప్రభజస్టిస్ మంగళవారం తెలిపారు. ద్వితీయ సంవత్సరం 54 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 51 మంది, వృత్తి విద్యా ద్వితీయ సంవత్సరం 43 మందికి 41 మంది, ప్రథమ సంవత్సరం 85 మందికి 59 మంది, వృత్తి విద్యా 65 మందికి 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో పి.అక్షయ 935, డి.అశ్రిత 839మార్కులో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో తండా లోకేష్ 916, కె.జోసఫ్‌రెడ్డి 892, సీఈసీలో కూరెళ్ల ప్రిన్సి 849, నక్క శ్రీజ 811, హెచ్ఈసీలో ఎ.చరణ్‌కుమార్‌రెడ్డి 899, ఎంపీహెచ్‌డబ్ల్యూకే రవిక 935, ఎ.మానస 908, సీజీటీలో ఎస్.లలిత 924, ఎఅండ్‌టీ లో గూడెపు గోవర్ధన్ 888, టి.తేజస్ 802, ఓఏలో కె.అంజలి 891, ఎంఈజీ లో మనోజ్‌కుమార్ 740 సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ జోగు దీక్షిత 424, మారుపాక మనోజ్ 424, బైపీసీలో వై.ధనుంజయ 419, కె.శివప్రసాద్ 398, హెచ్ఈసీ లో పి.శివశంకర్ 432, సీఈసీలో కక్కిరేణి భవాని 425, మారుపాక ప్రణతి 377, వృత్తి విద్యా ఓయే విభాగంలో జి.ప్రశాంత్ 482, ఎంపీహెచ్‌డబ్ల్యూ బి.దీపిక 461, బి.అనూష 440, ఎం.నందిని 436, సీజీటీలో వి.చందన 477, ఎస్.స్వాతి 468, టి.రచన 466, ఎఅండ్‌టీలో ఇటికాల చింటు 461, సూరారం నవదీప్ 416, ఎంఈలో జి.శివశంకర్‌రెడ్డి 465మార్కులు సాధించారు.

కస్తూరిబా కళాశాలలో..

మోత్కూరులోని కస్తూరిబా కళాశాల విద్యార్థులు వార్షిక పరీక్షల ఫలితాలలో 91 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆ పాఠశాల ప్రత్యేక అధికారి జి.యాదమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 47 మంది విద్యార్థులకు 43 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 91శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో కడియం కళ్యాణి 474 మార్కులు, సీఈసీ విభాగంలో ఎ.సౌమ్య 422 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 40 మంది విద్యార్థినుల గాను 37 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ విభాగంలో వనం అఖిల 954 మార్కులు, సిరుపంగి శ్రీజ 954 మార్కులు, సీఈసీ విభాగంలో శిరీష 813 మార్కులు సాధించారు.

బొమ్మలరామారంలో..

బొమ్మలరామారం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఆర్. విగ్నేష్ 982, ఎన్. తరుణ్ కుమార్ 939, టి. శ్రీధర్ 933 మార్కులు సాధించారు. సెకండీయర్‌లో 59 మంది పరీక్ష రాయగా 47 మంది విద్యార్థులు, ఫస్టియర్‌లో 48 మందికి 27 మంది పాసైనట్లు తెలిపారు.

ఆదర్శ కళాశాలలో..

ఆదర్శ కళాశాలలో ఎంపీపీసీ ద్వితీయ సంవత్సరంలో బి. హరిక 965, ఎంపీసీ మొదటి సంవత్సరం ఎం. అక్షసౌమ్య 454 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో 107 మందికి 68 మంది, ద్వితీయ సంవత్సరంలో 80 మందికి 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

కేజీబీవీలో..

కేజీబీవీలో ప్రథమ సంవత్సరం 48 మందికి 45 మంది, ద్వితీయ సంవత్సరం 36 మందికి 26 మంది విద్యార్థులు పాసయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 33 మందికి 5గురు, రెండవ సంవత్సరం 38 మందికి 10 మంది విద్యార్థులు మాత్రమే పాసయ్యారు.

సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో హెచ్ హరిణి 990, జే.కావ్య 988మార్కులు, బైపీసీలో పి.మానస 962, జి. హిందు 952 మార్కులు, సీఈసీలో ఓ అఖిల 972, సృజన 928 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో బి. శ్రావణి 464, పి. వర్షిణి 459 మార్కులు, బైపీసీలో జి. వైశాలి 426, జి. లావణ్య 412, పి. మానస 473, జి. భానుమతి 473, బి.వాసవి 462 మార్కులు సాధించి సత్తాచాటారు.

రామన్నపేటలో..

రామన్నపేట : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో రామన్నపేట(జనంపల్లి) బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సీనియర్ ఇంటర్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించగా, జూనియర్ ఇంటర్‌లో 98.5శాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో పి.అక్షిత 464మార్కులు, టి.వైష్ణవి 464, డి.స్వప్న 463 మార్కులు, ఎస్,భార్గవి 463, ఎం.సింధు 463, కె.కీర్తన 463 మార్కులు, బైపీసీలో ఎం.వైష్ణవి 432, పి.శ్రావ్యసాగర్ 430, ఎం. స్ఫూర్తి 430, బి.అఖిల 430 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.రసన్య 991మార్కులు, హెచ్.సావిత్రి 989 మార్కులు, ఎస్. దివ్యశ్రీ989, ఎన్.త్రిషిత 989 బైపీసీ పి.భింధుజాస్మిన్ 989, ఎం.నందిని 989, ఎస్. జ్ఞానేశ్వరి 989 మార్కులు సాధించారు.

బీసీ గురుకులంలో..

బీబీనగర్ : ఇంటర్ విద్యార్థులు పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారని ప్రిన్సిపల్ మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. . ఎంపీసీ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 35మందికి 31మంది, బైపీసీలో 34మందికి 25మంది ఉత్తీర్ణులు అయ్యారు. సెకండీయర్ ఎంపీసీలో 31మందికి 23మంది, బైపీసీలో 29మందికి 27మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ సెంకడ్ ఇయర్‌లో సౌమ్య 981, ఉదయశ్రీ 964 మార్కులు సాధించినట్లు తెలిపారు.

తుర్కపల్లి మోడల్ కళాశాల

తుర్కపల్లి : ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రభుత్వ మోడల్ స్కూల్ పిన్సిపల్ అంబటి శోభరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో ఆకుల సాయివాణి 461 ,యడపల్లి శ్రీజ 453, బైపీసీలో గుగులోత్ శ్రీరిష 384, పూలిగిల్ల రాణి 311, సీఈసీలో బింగి మన్విత 484, పాండవుల సుచరిత 466, ఇంటర్ ద్వితీయ సంవత్సర ఎంపీసీలో ఉష 963, తాటికొండ చైతన్య 893, సీఈసీలో భార్గవి 897మార్కులు సాధించినట్లు తెలిపారు.

అడ్డగూడూరు : మండలంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్స్‌పల్ విజీనా చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సెకండీయర్ బైపీసీలో తుప్పతి మహేశ్వరి 986 మార్కులు, బి. మధుని 960 మార్కులు, ఎంపీసీలో ఎం. నిఖిత 961, శిరిషా, వి. లిఖితలు 960 మార్కులు సాధి ంచారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో కోమల 454, డి. మానస 453 మార్కులు సాధించారు. బైపీసీలో శివాని 396 ఉమ, శ్రీజ 395 మార్కులు సాధిచించారు.

కస్తూరిబా పాఠశాలలో ..

కస్తూరిబా పాఠశాల ఇంటర్ సెకండీయర్ ఎంపీసీలో చదన్న 942, బైపీసీలో ద్వితీయ నవ్యశ్రీ 920మార్కులు, ఎంపీసీ మొదటి సంవత్సరంలో కేశృతి 439 మార్కులు, బైపీసీలో రేవతి 396 సాధించినట్లు పాఠశాల ఎస్ఓ విజయలక్ష్మి తెలిపారు.

గుండాల : ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గుండాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాము తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో శివరాత్రి పూజ 954, అవిశెట్టి నందిని 930, బైపీసీలో నీరటి భూల్యా 959, పురుగుల అక్షయ 930, సీఈసీలో కల్వల వైష్ణవి 934, పి.శృతి 819, ఫస్ట్ ఇయర్‌లో జక్కుల అక్షయ ఎంపీసీలో 470, బైపీసీలో అన్నెపర్తి శ్రీజ 440 , సీఈసీలో తొగరి మహేష్ 404 మార్కులు సాధించారు.

బాలికల గురుకుల కళాశాలలో..



జె.ఉషశ్రీ పి.శిరీష కె.సిరినయన

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో 83మంది విద్యార్థినులకు 83మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ విభాగంలో జె.ఉషశ్రీ 994మార్కులు, పి.శిరీష 988మార్కులు సాధించారు. బైపీసీలో కె.సిరినయన 991మార్కులు, డి.సింధుభార్గవి 989మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 75మందికి 73 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ విభాగంలో కె.వైష్ణవి 468మార్కులు, శ్రీజ 467మార్కులు సాధించారు. బైపీసీలో పి.మనీష 433, డి.ధీక్షిత 433 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ప్రిన్సిపల్ సరోజమ్మ అభినందించారు.

యాదగిరిగుట్ట ప్రభుత్వ కళాశాలలో..



ఎస్.శృతి ఎన్.శృతి జి.వంశీ

యాదగిరిగుట్ట : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో యాదగిరిగుట్ట ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం హెచ్‌ఈసీలో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ఎస్.శృతి 791, బైపీసీలో రామాజీపేటకు చెందిన ఎన్.శృతి 904, ఎంపీసీలో వంగపల్లికి చెందిన జి.వంశీ 840, సీఈసీలో యాదగిరిగుట్ట బీసీ కాలనీకి చెందిన బి.శృతి 751 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కె.సాత్విక 366 మార్కులు, బైపీసీలో మాసాయిపేటకు చెందిన బి.అమృత్ 334, హెచ్‌ఈసీలో యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లికి చెందిన ఏ.అభిలాషాకు 467, సీఈసీలో దాతారుపల్లికి చెందిన డి.సంతోషకు 337 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 99 మంది పరీక్షలకు హాజరుకాగా 71 మంది విద్యార్థులు, ప్రథమ సంవత్సరంలో 77 మంది హాజరుకాగా 20 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంపీసీలో 10 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఒక్కరు మాత్రమే పాసయ్యారు. బైపీసీలో 17 మందికి ముగ్గురు మాత్రమే పాసైనట్లు తెలిపారు. 14 హెచ్‌ఈసీలో 33 మందికి 11మంది, సీఈసీలో 18 మందికి 5 మంది పాసైనట్లు తెలిపారు.

సర్వేల్ గురుకులంలో..



తేజచారి టీ విక్రమ్ సూర్యకృష్ణ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలి తాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 148మందికి 148మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 162మందికి 150మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో తేజచారి 989మార్కులు , బైపీసీలో విక్రమ్ 984మార్కులు, ఎంఈసీలో సూర్యకృష్ణ 965మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో బైపీసీలో శివప్రసాద్, జగదీష్‌లు 435మార్కులు సాధించారు. ఎంపీసీలో అశోక్ 468మార్కులు, ఎంఈసీలో శ్రవణ్‌కృష్ణ 495 మార్కులు సాధించిన ట్లు ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్ తెలిపారు. ఆదర్శ పాఠశాల నుంచి 102మందికి 32మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 93మంది విద్యార్థులకు 59మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 125మందికి 59మంది, ద్వితీయ సంవత్సరంలో 118మంది విద్యార్థులకు 77మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో శేఖర్ 937 మార్కులు, బైపీసీలో నందిని 979 మార్కులు, సీఈసీలో ప్రియంక 803 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో సాయికుమార్ 975మార్కులు సాధించారు.

ఆర్‌ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

భువనగిరి : ఆర్‌ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా సంఘం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్‌ఎంపీలదే కీలక పాత్ర అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ ఇచ్చే విషయా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సుశ్రుత వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, రాష్ట్ర నేతి రాజేశ్వర్‌రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేకత మూటకట్టుకున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆత్మకూరు(ఎం): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అతితక్కువ కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఆరోపించారు. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి దిశగా నడిపిస్తే సీఎం రేవంత్‌రెడ్డి అట్టడుగులోకానికి తొక్కుతున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు పూర్ణచందర్‌రాజు, యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, దేవరపల్లి ప్రవీన్ రెడ్డి, గడ్డమీది రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సభకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రమాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మర్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, నాయకులు పూలపల్లి జనార్ధన్‌రెడ్డి, సత్యం, దేవగిరి, కుమారస్వామి, బాలరాజు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ సభ సన్నాహక సమావేశంలో నిర్వహించారు. సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కడమంచి వస్తాద్, నాయకులు అండెం రాజిరెడ్డి, కొండా సోమమల్లు పాల్గొన్నారు.

సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్‌దే




భిక్షమమ్మ ఇంట్లో భోజనం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

రామన్నపేట : దేశంలో ప్రజాపంపిణీ ద్వారా పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్‌దే అని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బుడిగజంగాల కాలనీలో కొల్లెం భిక్షమమ్మ అనే నిరుపేద కుటుంబంలో సన్నబియ్యంతో వండిన అన్నాన్ని కలెక్టర్ హనుమంతరావుతో కలిసి వారు భోజనం చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో పేదల కుటుంబాల్లో నిత్యం పండుగ సందడి నెలకొందని అన్నారు. నిరుపేదరాలైన భిక్షమమ్మ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీసర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, ఎండీ రెహాన్, చంద్రశేఖర్, జగన్మోహన్, జినుకల ప్రభాకర్, ఎండీ జమీరొద్దిన్ ఉన్నారు.

కేసీఆర్‌ను సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు

భువనగిరి : కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారనిరని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం మంగళవారం బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం నుంచి 12వేల మంది తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కోల్పుల అమరేందర్, జనగాం పాండు, బీరు మల్లయ్య, లక్ష్మీనారాయణ, రమేష, ఎడ్ల సత్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, యశీల్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పైళ్ల శేఖర్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

చలివేంద్రం ఏర్పాటు

ఆలేరురూరల్ : పట్టణంలోని బస్టాండ్‌లో అఖిలపక్షం కన్వీనర్ పసుపునూరి వీరేశం సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రా రంభించారు. కార్యక్రమంలో రవి, ఇక్కిరి శ్రీనివాస్, చందు, దేవయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

ఆలేరురూరల్ : పట్టణంలోని గ్రంథాలయానికి పేద విద్యార్థులకు చదువుకోవడానికి అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో ఎంఎ ఎజాజ్, కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

భూదాన్‌పోచంపల్లి : మూడేళ్లు పైబడిన పిల్ల లను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. మంగళవారం మండలంలోని జలాల్‌పురం అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య సంరక్షణ విద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పేరెంట్, టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రజిత, ఉపాధ్యాయురాలు నళిని, అంగన్‌వాడీ టీచర్ సీహెచ్ మంగ పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి జా ంభవ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆటవస్తువులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శాపాక జంగయ్య, లింగస్వామి, శాపాక కిరణ్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాజాపేట : మండలంలోని పుట్టగూడెంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ చింతలపురి భాస్కర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాడోతు విఠల్‌నాయక్, సిలివేరు బాలరాజుగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బండి శ్రీనివాస్, సీఈఓ శేఖర్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను తహసీల్దార్ వి.లావణ్య మంగళవారం పరిశీలించారు. ఆమె వెంట డీటీ ఎండీ షఫీయొద్దీన్, ఆర్ఐలు వై.మల్లిఖార్జునరావు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ధరిత్రి సదస్సు ప్లాంటేషన్‌లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ హరికృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సిద్ధార్థకుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గొప్పది



నిర్మలను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు

యాదగిరిగుట్ట: సమాజంలో ఉపాధ్యాయ వృతి ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ పింగలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల పదవి విరమణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు నిర్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శరత్ యామిని, ఉపాధ్యాయులు రాంమోహన్, సతీష్‌కుమార్, పాండురంగం, సబీరా, బాల భవాని, నాగలక్ష్మీ, సంగీత, మాజీ ఎంఈఓ జయమోహనచార్యులు, రాజారాములు, పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూధన్, జిల్లా గౌరవ అధ్యక్షులు కె.వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

భువనగిరి : భూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో వరల్డ్ ఎర్త్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోస్టర్ మేకింగ్ పాటల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

యాదగిరిగుట్ట : పట్టణంలోని 1,7,11వ వార్డుల్లో మంగళవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్, గౌళికార్ అరుణ రాజేష్, నాయకులు కలకుంట్ల శేఖర్‌గౌడ్, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, గుండు నర్సింహగౌడ్, గుండు జ్యోతి, గుడ్ల వరలక్ష్మి, పెలిమెల్లి వెంకటేష్‌గౌడ్, రాంచందర్, ఉపేందర్, వెంకటేష్ తదితరులున్నారు.

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం, సోమారం, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, కిసాన్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెంటయ్యగౌడ్ పాల్గొన్నారు.

పిల్లలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

రామన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని సుమధుర ఫౌండేషన్ చైర్మన్ గుండా మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలో గుండా సత్తయ్య మెమోరియల్ ప్రాథమికొన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సుమధుర ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో అత్యాధునిక వసతులు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎంచుకునే లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, తమ లక్ష్యాన్ని చేరుకునే వరకు నిర్విరామంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నవీన్, జీవన, సాయినాథ్, వందేమాతరం రవీందర్, పద్మ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.